# జేతలా పరాజితులా

## శివచరణ్

బొంబాయి ఆంధ్రమహాసభ
రెండవ బహుమతి కథ


ఆఫీసునుంచి తిరిగివస్తూ కారులో కూచుని అలాగే శేఖర్, దూరంనుంచి చూస్తున్నాడు; డామ్ పూర్తి కావస్తోంది. అబ్బ! ఇటువంటి డామ్ ప్రపంచంలో ఎక్కడా లేదు. ఎంత ఎత్తు! ఎంత విశాలమో!

ఇంకా ఐదు—గంటలు కాలేదు. కూలీలంతా పనిచేస్తూనే వున్నారు. కాని ఉదయంపూట వున్నంత హుషారుగా లేరు. బాగా అలిసిపోయి నిదానంగా, మందంగా పనుచేస్తున్నట్టున్నారు. దూరంనుంచి చూస్తే చీమలు పాకుతున్నట్టు కనబడుతున్నారు. పెద్ద పెద్ద బండలకు తాళ్ళు కట్టి వాటిని క్రేను తగిలించి ఇద్దరిద్దరు మనుష్యులు క్రేను తో భుజంమీద మోస్తూ పైకి ఎక్కుతున్నారు. ఒక పక్కనుండి దిగేవాళ్ళు దిగుతున్నారు.

ఎందుకో గాని, రోజూ ఒక్కసారన్నా కారు ఆపి, ఆ దృశ్యాన్ని చూడందే వుండలేకపొయ్యేవాడు. వాళ్ళ కష్టజీవితం చూసి బాధపడుతూ వుండేవాడు. పాపం! పొద్దుట్నుంచి సాయంత్రందాకా ఎండలో చిన్నపెద్ద తాళ్ళు మోసుకుని పైకి వెళ్ళి, దిగుతూంటారో! తాను ఒక్కసారి పైకి వెళ్ళి వచ్చేసరికే కాళ్ళు నొప్పులు పుడుతూండేవి.

శేఖర్‌ది సాధారణంగా జాలిపడే హృదయం. నిరుపేదవాళ్ళ కష్టాన్ని చూడలేడు. చూసి, తనకు చేతనైన సహాయం చెయ్యకుండా వుండలేడు. బరువుగా ఒక్కనిట్టూర్పు విడిచి కారును తిన్నగా వృక్షందగ్గరకు నడిపించాడు. అంతకుముందే ఒక ముసలి వ్యక్తి ఆ వృక్షందగ్గర కుర్చుని ఆ ప్రదేశాన్ని పరిశీలిస్తున్నాడు. వయస్సు దాదాపు అరవైదాకా వుండొచ్చు. ముడతలు పడిన శరీరం. ఆయనపూర్వం హోదాలోవున్నవాడిలాగానే వున్నాడు. దగ్గరలోనే ఆయన కారు; అందులో డ్రైవరు కూర్చుని వున్నాడు.

శేఖర్ వెళ్ళి ఆయన్ని కలుసుకున్నాడు. ఆయనే





తన మామ రాఘవయ్య. ఆయనతో మాట్లాడటానికి శేఖర్‌కు తీరిక దొరికేది అక్కడే. రాఘవయ్యగారు విశ్రాంతికోసం షికారుగా అక్కడకు రోజూ వస్తారు. ఇద్దరూ అక్కడే కూచుని అనేక విషయాలు చర్చిస్తూవుంటారు. పనులు ఎలా సాగుతున్నవీ, కంట్రాక్టర్ల వ్యవహారాలూ, ప్రభుత్వంవారితో పెద్ద విషయాల్లో ఎలా జరపాల్సింది వగైరా, తాము చేస్తున్న పనులను గురించి చాలా సలహాలు అల్లుడికి ఇస్తూ వుంటాడు రాఘవయ్య.

* * *

రాఘవయ్యగారు ముప్ఫయి సంవత్సరాలుగా ఇంజనీరుగాను, కంట్రాక్టరుగాను అనుభవం సంపాదించాడు. నిజానికి ఆయనది కొంచెం కరుకుతనం గల హృదయం. అందుకనే ప్రస్తుతం పాతిక లక్షలదాకా ద్రవ్యం నిలువచెయ్యగలిగాడు. ఆయనకు వున్నది ఒకే కూతురు రమ. తల్లి పోయినప్పట్నుంచి, రమను చాలా గారాబంగా పెంచాడు. తనకు వున్న ఒక్క ఆధారాన్ని వదలలేక తన మేనల్లుడు శేఖరానికే ఇచ్చి తనింట్లోనే ఇద్దరిని ఉంచుకున్నాడు.

శేఖర్‌కు చిన్నతనంలోనే తల్లి, తండ్రీ పోవటంవల్ల తానే చేరదీసి అల్లుణ్ణికూడా తనంత వాణ్ణి చేశాడు. శేఖర్ మామగారి చేతికిందనే వుండి చాలా అనుభవం సంపాదించాడు. రాఘవయ్యగారికి వయస్సు మీరినకొద్దీ శేఖర్ ఆయనకు అండగా వుండేవాడు.

నిజానికి రాఘవయ్యగారంటే శేఖర్‌కు తండ్రి లాంటి అభిప్రాయం వుండేది; రాఘవయ్యగారికీ అంతే. ఆయనకు వున్న రెండు కళ్ళూ రమ, శేఖర్. తనకున్న ఆస్తిని ఇద్దరికీ సమానంగా పంచేట్టు

పీలు రాయించి రిజిస్టరు చేశాడు రాఘవయ్య. కాని శేఖర్‌కు ఆయన ఆస్తిమీద ఏమీ ఆశలేదు. అందుకని ఆయనిచ్చే 12 లక్షల రూపాయలకోసం ఎప్పుడూ ఆశించలేదు.

శేఖర్‌ది విశాల భావాలు గల హృదయం. ఈ విషయంలో రాఘవయ్యగారు అల్లుణ్ణి అనేకసార్లు మందలిస్తూ వుండేవాడు. ఎందుకంటే, ఆయనది కొంచెం స్వార్థంతో కూడిన మనస్తత్వం అవటం వల్ల!

శేఖర్‌తో రమ పూర్తిగా ఏకీభవిస్తూండేది ప్రతి విషయంలో. తన భర్తమాటకు ఏ విషయం లోనూ ఎదురు చెప్పేదికాదు. ఇద్దరూ ఒకచోట పెరగటంవల్ల ఒకళ్ల నొకళ్లు బాగా అర్థంచేసుకున్నారు.

రమ చాలా తెలివిగలది. దానికితోడు చదువు, సంస్కారము రెండూ వుండటంచేతనే ఎదుటివాళ్ళ మనస్సు నొప్పించకుండా గడిపేది.

శేఖర్ చిన్నప్పట్నుంచి కొంచెం అమాయకుడు. అతనికి ఎంతసేపూ ధర్మం, న్యాయం, సత్యం, అహింస వగైరాలవంటి బుద్ధుని అడుగుజాడలు తప్ప ఇంకేమీ తెలియదు. రేపు అనే విషయం అతనిలో లేదు. తాను ఏ పని చేసినా నిస్వార్థ బుద్ధితోనే చేసేవాడు.

పాపం! రమకూడా తండ్రిలాగే వున్నట్లయితే శేఖర్ ఏమై వుండేవాడో!!!

* * *

సంవత్సరంక్రితం శేఖర్ సాగర్‌దగ్గరకు వచ్చి తన ఆఫీసు తెరిచాడు. మొట్టమొదటిసారిగా తన జీవితంలో చాలా కష్టమైనది, ప్రజలందరికీ లాభదాయకమైనది అయిన కుడివైపున నిర్మాణం చెయ్యవలసిన పెద్దకాలువ.

ఈ కాలవను "మానవులచే నిర్మించబడినది" అనాలి. అది అంత విశాలంగాను, పొడవుగాను, లోతుగాను వుంది. ఇంకొక్క మైలు దూరంలో సాగర్‌లో చేర్చవలసి ఉంది. కాని కాలవకు, సాగర్‌కు మధ్య విశాలమైన కొండ అడ్డుపడటంవల్ల కాలవను సాగర్‌లో చేర్చటం కొంచెం కష్టమైపోయింది. కొండకు పెద్ద సొరంగం చేసి రెంటిని కలపాల్సివుంది.

ఈ పని కష్టతరమైందీ, అపాయాలతో కూడుకొనినదవటంవల్ల దేశంలో పెద్దపెద్ద కంట్రాక్టర్లందర్లోనూ ఎవరూ ముందుకు రాలేక పొయ్యారు. శేఖర్ ధైర్యంగా ముందుకు వచ్చి, ఈ పని తీసుకుని సొరంగ నిర్మాణం ప్రారంభించాడు.

ఈ విషయంలోనే మామగారితో కొంచెం మనస్పర్థలు రావటం కూడా జరిగింది. దీనివల్ల అనేక నష్టాలు వున్నాయి గాని, లాభాలు లేవు. అందుకని, మామగారు ఒప్పుకోలేదు.

దీనివల్ల మూడుకోట్ల ఆంధ్రులకు 'కామధేనువు' కాబోతున్న సాగర్ ఆలస్యం అవుతుందని, ఎంత కష్టపడైనా సొరంగం నిర్మాణం చేసి, పేరు దక్కించుకొని ఆంధ్రులందరకూ ఉపకారం చేద్దామని మొండిగా ధైర్యంచేసి ముందుకు వచ్చాడు శేఖర్ మామగార్ని లెక్కచెయ్యకుండా.

రాఘవయ్యగారు కూడా మొదట్లో ఎలా వున్నా ఇప్పుడు అల్లుడితో మాట్లాడుతూ, తాను ఇచ్చే సలహాలిస్తూ ఉండేవాడు. శేఖర్ కూడా మామగారిమీద గౌరవం పోగొట్టుకోకుండా, ఆయన సలహా అంగీకరిస్తూ ఉండేవాడు కొన్ని విషయాల్లో.

రాఘవయ్యగారు ఎన్నో విషయాలు మాట్లాడి ఇంటికి బయలుదేరాడు. శేఖర్ ఇంకా అక్కడే కూచుని 'సరస్సు దృశ్యాన్ని' తిలకిస్తున్నాడు. రోజూ అక్కడే శేఖర్ ఎన్నో గంటలు కూర్చునేవాడు. అక్కడ ఉంటే, తను ఈ లోకాన్నే మరిచిపోయి మరో లోకంలో విహరిస్తూ వుండేవాడు.

* * *

"అబ్బ! ఎంత పెద్ద సరస్సు ఏర్పడుతుంది! భగవంతుడు ప్రకృతిని సృష్టించేటప్పుడు చాలా దూరం ఆలోచిస్తాడు కాబోలు. అందుకనే ఈనాటి ప్రజలకు పనికివచ్చేందుకు ఇక్కడ సాగర్‌డామ్ నిర్మాణానికి అనుకూలంగా చుట్టూ పెద్దకొండను నిర్మాణంచేశాడు. డామ్ నిర్మాణంవల్ల నీరంతా ఆగిపోయి, పెద్ద సరస్సు ఏర్పడుతుంది. ఎంత లోతు! ఎంత విశాలం! ఆ నీరంతా కాలవలద్వారా భూములను సస్యశ్యామలం చేస్తుంది. అక్కడ సూర్యుడు అస్తమించినప్పుడు. ఆయన ప్రతిబింబం సరస్సులో పడుతుంది. చూట్టానికి ఎంత బాగుంటుందో? ఇంకెన్నాళ్ళు? రెండేళ్ళేగా?"

వెర్రిగా దృష్టిని ఇటువైపు మరల్చాడు. ఎదురుగా విశాలమైన ఖాళీస్థలం. ఈ కొండ ల్లోనే ఇంత విశాలమైన స్థలం. ఇక్కడే మళ్ళీ విశ్వవిద్యాలయం వెలుస్తుంది. ఇక్కడే వేదఘోషలు, దేవభాష మారుమ్రోగుతవి. ఈ కొండల్లోనే ధర్మం ప్రతిధ్వనిస్తుంది. అందరూ ఏక కంఠంతో శ్రావ్యంగా పాడతారు. ఊహించుకున్నాడు శేఖర్.

"బుద్ధం శరణం గచ్ఛామి—ధర్మం శరణం గచ్ఛామి" చెవిలో వేలకొలది కంఠాలు శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. ఎంతో దూరంనుంచి, కొండల్లో నుంచి మారుమ్రోగుతోంది: 'బుద్ధం శరణం గచ్ఛామి!' అదే ధర్మం—సత్యం— అహింస."

అతని కళ్లవెంట నీళ్ళు కారాయి.

దూరంనుంచి వేలకొలది జ్యోతులు ప్రకాశవంతంగా అతని దగ్గరకు వచ్చాయి. ఆ జ్యోతుల్లోనే ఒక రూపం ఏర్పడింది. రూపం చిరునవ్వుతో అతని దగ్గరికి వచ్చింది. అర్ధనిమీలితుడై, చిరునవ్వుతో తన దక్షిణ హస్తాన్ని అతని శిరస్సుపై ఉంచింది ఆ రూపం. శేఖర్ ఆ పాదాల్ని ముద్దుపెట్టుకుందామనుకున్నాడు. ఆ పాదాలమీద వాలాడు. ఎవరి పాదాలు? బుద్ధభగవానుడివి. ఎంతసేపు అలా వున్నాడో?

"ఏమండీ" అనే రమ పిలుపు వినగానే ఈ లోకంలోకి వచ్చాడు శేఖర్; కళ్లవెంట ఆనందబాష్పాలు. "ఇంకా ఇక్కడే కూర్చున్నారా?" అంది.

"ఇవ్వాళకూడా చూచాను రమా" అన్నాడు ఆనందంతో.

"ఎవర్ని?"

"నే నెవరి అడుగుజాడల్లో నడుస్తున్నానో ఆయన్ని."

"ఏమన్నాడు ఆయన?" నవ్వుతూ అడిగింది.

జవాబు చెప్పలేక ఆమె ఒళ్లో తలదాచుకున్నాడు. ఇది రోజూ వాళ్ళకి అలవాటు.

* * *

ఇద్దరూ ఇంటికి చేరుకునేసరికి చాలాపొద్దుపోయింది. గరుడాచార్యులుగారు డైనింగ్‌టేబుల్ దగ్గర అన్నీ ఏర్పాటు చేశాడు. శేఖర్ బాత్‌రూంలోంచి వచ్చి, టేబుల్‌ముందు కూర్చుని గరుడాచార్యులుగారిని పలకరించాడు.

"ఆచార్యులుగారూ! ఇంకా నాల్గురోజులు వరసగా ఈ బెండకాయకూర చేశారంటే, నా నాలుక్కి పక్షవాతం వచ్చేస్తుంది."

"అబ్బాయిగారు! నాకుమాత్రం రోజుకో కూర మార్చి, చేసిపెడ్దామని లేదటండీ? మార్కెట్టుకి వెళ్తే మాగిపోయిన దోసకాయలు, కుళ్లిపోయిన టొమాటాలు. వంకాయలు తెద్దామంటే అవి పుచ్చిపోయిన—చోటల్లా ఆపరేషన్‌చేయటం ప్రారంభిస్తే కూర ముక్కలు తరిగే లోపల కనీసం యాభై ఆపరేషన్లన్నా చెయ్యాల్సివస్తుంది. నన్నేంచెయ్యమంటారండీ!" అంటూ మెళ్లో జందెంతో వీపు గోక్కుంటూ, వంటింట్లోకి దారితీశాడు.

"మీ మంచితనం ఈ మధ్య చాలా ఎక్కువైంది" అంది రమ మంచినీళ్ళు తాగుతూ.

అర్థంకాక, ఆమెవైపు చూచాడు శేఖర్.

"దానికెవతెకో ముసలిదానికి మూడువేలిచ్చారట్టగా, దానకర్ణుడిలాగా."

శేఖర్ మనస్సు చివుక్కుమంది. రమ ఇలా మాట్లాడుతుందనుకోలేదు. తాను మూడువేలిచ్చిన మాట నిజమే. దానికి కారణం తను. నిన్న ఒకాకి సొరంగంలో మందు అంటిస్తూ, అది పేలేసరికి అక్కడే ప్రాణంపోయింది. చెట్టంత కొడుకు తనకు ఒక్కడే ఆధారం కావటంచేత దాని తల్లి గుండెలు

—38 వ పేజీ చూడండి

**కొంపల్లి కృష్ణమూర్తి**

ఏమనే భ్రమరమా!
ప్రియుడు దెల్పిన మాట
తెలిచెంత మెల్లగా
చేరి పల్కవె చల్లగా!
కడకంటి చూపులో
కడమాట పల్కును
కడలిదాటి బల్కు
ఎకట వెడదను ముంచి...ఏమనే
అంధకారపు రాశి
రాకాశియై ముంచ
అపురాము లెటుగట
ఎందు దాగొన్నాడో...ఏమనే.
నిశియంత విసుమంత
కనుమూత కనలేక
మనసంత ప్రభుచింత
పొంగ భోగమునుండె....ఏమనే.
తెమ్మ నమ్మిన తెమ్మ
భువనమున వడియుండె
కదలి రాడేంనే
పలుకు చూపుల తేను ...ఏమనే

## వైద్యము

సంవత్సరాలతరబడి బాధపడుతూ లేక అర్థంకాని మొండివ్యాధులకు నమ్మకమైన చికిత్సకులు. నాడీ పరీక్షతో వ్యాధిని నిర్ణయింతురు. ఆపరేషన్ లేకుండా అనేకవ్యాధులను కుదిర్చిరి. ఇచ్చుటకు పుచ్చుటకు వీలులేనివారు ఫారముకొరకు వ్రాయండి. డాక్టరు N. S. రావుగారు ప్రతి నెల 10 నుండి 1 తేదీవరకు : XL లాడ్జి, నేవెల్ హాస్పిటల్ రోడ్, మద్రాసు—3, 13 వ తేది : నెల్లూరు – హోటల్ అజంతా, ట్రంకురోడ్ యందు బసచేయుదురు. సంప్రదించండి.

రావూస్ ప్రోడక్ట్సు, ఫోన్: 598

పాతూరువారితోట, గుంటూరు-1.






దక్షిణ ఇండియా ఆఫీసు :
5/149, బ్రాడ్వే, మద్రాసు-1.


# జితులా పరాజితులా

19 – వ పేజీతరువాయి

బాధుకుంటూ ఏడ్చింది. పాపం! ముసల్ది; దానిదగ్గర పనిచేసే శక్తిలేదు. దాని గతి ఏంకావాలి? ఆ ముసల్ది పడిన బాధ; ఆ దృశ్యం అతని కళ్లముందు కనిపించింది. గబుక్కున ఎందుకో వణికిపొయ్యాడు. అన్నం తినబుద్ధిపుట్టలేదు. కంచంలో వేలుపెట్టి కెలుకుతూ కూర్చున్నాడు.

"నేను చేసింది మంచి పని కాదంటావా రమా" అంటూ ఆమెకళ్లల్లోకి చూచాడు. అతని కళ్లు దీనంగా బ్రతిమాలుతున్నట్టు వున్నాయి. రమ అతన్ని చూడలేక తల క్రిందకు దించుకుంది.

"ఈ మాటలు నువ్వు హృదయపూర్వకంగా అంటున్నవేనా ?"

"మా నాన్న అన్నాడు. ఇవ్వాళ పొద్దున మిమ్మల్ని గురించి చాలా కోపంగా మాట్లాడాడు. ఆయన చెబితే మీరు వినరని నన్ను చెప్పమన్నాడు" అంది రమ.

"ఇలా చూడు రమా" అన్నాడు శేఖర్ దీనంగా. రమ తలెత్తింది.

మన కేం కావాలో మీనాన్న ఏర్పాటు చేశాడుగా. కావాలంటే మీ నాన్న నాకు ఇచ్చే సగభాగం కూడా తీసికో. కాని, నా ధర్మానికి అడ్డుతగలకు. ఇన్నాళ్లు నువ్వు నాతో సహకరిస్తున్నావని గర్విస్తూవుండే వాణ్ణి. నువ్వుకూడా మీ నాన్నలాగా స్వార్థంలోకి దిగానంటే నే నేమైపోతాను. నేనూ అందరిలాగానే ఎదటివాళ్లకి బాధ కలిగిస్తూ, మీతో కలిసిపోయి జీవచ్ఛవంలాగా నా ఆశయాల్ని నాలోనే అణుచుకుంటూ, జీవితాంతం వ్యధతో కుంగిపోవాల్సివస్తుంది. నీకు కావల్సింది డబ్బుమాత్రం అయితే ఇప్పట్నించే ప్రారంభిస్తాను. కాని అప్పుడు నేను మానవుణ్ణి కాదు. రెండుకాళ్ల జంతువును. నీ కెవరు కావాలి? మానవుడా ? జంతువా ?" అతని కళ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయ్.

రమ కళ్లల్లోకూడా నీళ్లుతిరిగాయ్; శేఖర్‌ను బాధపెట్టినందుకు.

"మీ ఇష్టమొచ్చినట్లు చెయ్యండి. నాకు కావల్సింది మీలో ఉన్న మానవత్వం" అంది రమ.

"చూడు రమా! నేను ఎంత దూరం ఆలోచించి ఇంత కష్టమైన పని భావి — వారి సౌఖ్యానికి తీసుకున్నానో నీకు తెలుసుగా! దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు కూడా పోగొట్టుకోవచ్చు. వాళ్లు బలిదానం చేస్తుంటే, మనం ధనదానం చేస్తున్నాం. మనకంటే వాళ్లే గొప్పవాళ్లు. వాళ్లు చేస్తున్న త్యాగంలో మనది ఎన్నోవంతు? డబ్బు కావాలంటే ఎప్పటికైనా తీసుకురాగలం. కాని వాళ్ల ప్రాణాన్ని మాత్రం వెనక్కి పిలిపించలేం" అంటూ దుఃఖంతో ఏడ్చాడు శేఖర్.

"పాపం ! చిన్నపిల్లాడు. మాట్లాడితే కంట్లో నీళ్లు. చిన్నప్పట్నుంచి ఇంతే" అంటూ కొంగుతో కన్నీళ్లు తుడిచింది. శేఖర్ హృదయం సంతోషంతో గంతులేసింది.

"రమా! నువ్వు నా పక్కనుంటే ధర్మాన్ని, సత్యాన్ని—రెంటిని జయిస్తాను. ఇవి భగవంతుణ్ణి కూడా మించిపోయిన శక్తులు" అంటూ ఆనందంలో ఎంగిలి—చేత్తోనే ఆమెముఖం పట్టుకుని ముద్దుగా మూడు ఊపులు ఊపాడు.

"అబ్బ! ఏమిటి చిన్నపిల్లాడిలాగా అల్లరి" అంది రమ.

"ఊం! నేను అల్లరి చేస్తున్నానేంటబ్బా ?" అన్నాడు శేఖర్ చిన్నపిల్లాడిలా మూతి ముడుచుకుని.

"అబ్బే! అల్లరికాదు; గోల; చంటిపిల్లాడిలాగా" అంది చిరుకోపం నటిస్తూ.

"మరే. చంటిపిల్లలకు నోట్లో గోరుముద్దలు పెడ్తారుగా ఆఁ." అంటూ నోరు తెరిచాడు.

"ఊఁ ! పెట్టండి" అంటూ నోట్లో అన్నం పెట్టింది శేఖర్‌కు.

శేఖర్, రమ—వేలు కొరికాడు చిన్నగా. అబ్బ! అంటూ వేలు తన నోట్లో పెట్టుకుంది బాధపెట్టి నట్టు.

"మరి నీ బాకీ తీర్చెయ్యనీ. నీ ఋణం నాకెందుకు. తీర్చటానికి ఎన్ని జన్మలెత్తాలో ?"

"ఏం ఋణం ?" అంది రమ అర్థంకాక.

"అదే ఇప్పుడిచ్చిన ఋణం" అన్నాడు శేఖర్. కళ్లతోనే సైగచేశాడు.

ప్రతీకారం కోసం కాచుకున్న రమ 'ఆఁ' అంటూ నోరు తెరిచింది. నోట్లో అన్నంముద్ద పెట్టాడు మృదువుగా. గట్టిగా వేలు కొరికింది రమ.

"అయ్యబాబోయ్" అంటూ కేకపెట్టాడు శేఖర్.

కేక విని వంటింట్లోంచి బయటికి వచ్చి ఈ దృశ్యం చూచి Backward March Left Right అని మనసులో అనుకుంటూ వంటింట్లోకి అలాగే వెనక్కి నడిచి పంగనామాలు చెరిగిపోకుండా స్వేద బిందువుల్ని అద్దుకుంటూ "ఆంజనేయం మది పాటలాననం" చదువుకున్నాడు రెండవ ప్రపంచ మహాసంగ్రామ యోధుడూ, ప్రస్తుత పాకశాస్త్ర నిపుణుడూ, సూక్ష్మగ్రాహి అయిన శ్రీమాన్ గరుడాచార్యులవారు.

* * *

కాలం ఇలాగే దొర్లిపోయింది. శేఖర్ రోజూ ఏకాంతంగా పరస్పరదృశ్యందగ్గర చేరుతూ ఉండటం— మామగారి సలహాలు— రోజూ నేతి జ్యోతుల ప్రకాశమూర్తి చిరునవ్వుతో సాక్షాత్కరించటం— శేఖర్ ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నానని, ఆనందంగా ఆయన పూహామూర్తి పాదాలపైబడి సంతోషధారలతో వాటిని కడుగుతూ ఉండటం— అప్పుడప్పుడు కొంతమందికి ప్రమాదాయాలు జరుగుతూఉండటం— జరిగిననాడు రాత్రంతా రమఒళ్లో తలపెట్టి పసిపిల్లాడిలాగా ఏడుస్తూఉంటే, రమ అతన్ని బుజ్జగించటం— తనకు చేతనయిన సహాయం వాళ్లకి చేస్తూఉంటూ సంవత్సరం గడిపాడు శేఖర్.

రోజూ పనిజరిగే పొరంగంలోకి పదిసార్లు వెళ్లి చూస్తూండేవాడు. వాళ్ల చిన్నపిల్లల్తో ఆడుకుంటూ, వేరుసెనక్కాయలు కొనిపెడ్తూ తనూ తినేవాడు. దాదాపు నాలుగువందలమంది పొరంగ నిర్మాణానికి రాత్రింబగళ్లు పనిచేస్తున్నారు. పాపం! కడుపుకోసం ప్రాణాల్తో కూడా చెలగాటం ఆడుతూనే చేస్తున్నారు. శేఖర్ వాళ్లవిషయంలో శ్రద్ధ చూపించాడు. తనకు ఎంత ఆదాయం వస్తోందో లెఖ్ఖలేదు. ఎవరికి ఎంత ఎందుకు ఇస్తున్నాడో లెఖ్ఖలేదు. దాదాపు పని పూర్తయిపోయింది. ఇంకొక్క నెలరోజుల్లో ఆపక్క ప్రారంభించిన పొరంగం

## నాకాన్

వెటనుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడ నవసరం లేదు ఈ వ్యాధి నిర్మూలనకుగాను 30 సం॥ల పరిశోధనా ఫలితంగా లభ్యపరచుకొనబడి, పరమహంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేద ఔషధం. ఎంత మొండి వ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయు టయేగాక కొంతకాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 డా. రు. 3-75. పోస్టేజి ప్రత్యేకం.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.



## కుటికురా ఆయింట్‌మెంట్

చర్మరక్షణకు శతాబ్దానికి పైగా పేరుమోసింది.





నూటపది సంవత్సరాలు ! ఇంత కాలంగా ప్రపంచమంతటా కుటికురా ఆయింట్‌మెంట్ ఉపయోగంలో ఉందన్న మాట !

కుటికురా ఆయింట్‌మెంట్ మచ్చలు తెచ్చే క్రిములను నాశనంచేస్తుంది. మొటిమలు, గజ్జి మొదలైన వాటిని పోగొట్టి అవి మళ్లీ రాకుండా చేస్తుంది. దీనిలోగల క్రిమిసంహార గుణాలు, ఒరుపులు, చెమట పొక్కులను, పురుగుల కాట్లనూ నయంచేస్తాయి ! కోతలు కాట్లను మాన్పుతాయి

కుటికురా ఆయింట్‌మెంట్

కుటికురా టాల్కం పౌడరు దక్కా కొనండి — కుటుంబానికి అంతటికి ఉపయోగపడే వహూ విశేషయోగ టాల్కం పౌడరు



NATIONAL CO 10062A


# జితులూ పరాజితులూ

ఒక్కతే ఉంది. పోతా బాబూ! దండం" అంటూ పెళ్ళాం జ్ఞాపకం వచ్చేసరికి సిగ్గుతో ఇంటిదారి పట్టాడు. శేఖర్ నిరాశతో నిట్టూర్చాడు.

* * *

ఉదయం రెస్టారెంటులోంచి బయటికి రాగానే ఎదురుగా ముప్ఫయి సంవత్సరాల యువతి కూరల సంచితో కనిపించింది. క్షణకాలం ఆమెని చూశాడు. జ్ఞాపకం వచ్చింది సరోజ. ఆమెను పిలిచాడు. ఆగి పోయి, శేఖర్‌కేసి ఎరగనట్టు చూస్తోంది.

"అదేంటి సరోజా! నేను శేఖరాన్ని అన్నాడు."

"తొందరగా గుర్తుపట్టలేకపోయాను శేఖరం —చాలా మారిపొయ్యావు."

"అయినా అదేంటి? ఏదో పరధ్యానంతో నడు స్తున్నావ్" అన్నాడు శేఖర్.

సరోజ నవ్వింది. ఆ నవ్వులో జీవంలేదు.

"కూరల సంచీ ఏమిటి ?"

"సంసారం."

"అదా ! కూరల వ్యాపారం చేస్తున్నా వను కున్నా" అన్నాడు నవ్వుతూ.

"ఇంకా నీ చిన్నతనం చేష్టలు పోలేదు."

"ఏం చేస్తున్నారు మీవారు ?"

"ఏం చెయ్యటంలేదు. చెయ్యలేరు పాపం !"

"ఏం?"

"ఆయన చెయ్యి మిషన్లో పడి తెగిపోయింది. నేనే ఇక్కడ ఉద్యోగం చేస్తున్నాను. నేను కష్ట పడి, సంసారం ఈదుతుంటే ఆయన బాధపడ్తారు. బాధపడ్తే ఏం లాభం? చెయ్యి లేదు. ఆయన బాధ చూచి, నేను బాధపడటం; ముగ్గురు పిల్లలు చదువుతున్నారు. ఏం చెయ్యను?"

"సారీ ! సరోజా ! నీ జీవితం ఇలా మారుతుం దనుకోలేదు."

"మా యింటి కొస్తావా ? ఆయన్ని చూద్దువు గాని."

"తప్పకుండా."

ఇద్దరూ కార్లో బయలుదేరారు. కారు సందు ల్లోంచి ప్రయాణం చేసి ఒక చిన్న యింటిముందు ఆగింది. సరోజతోపాటు శేఖర్ లోపలికి నడిచాడు. ముగ్గురు ఆడపిల్లలు కాన్వెంటు డ్రస్సులో స్కూలుకు వెళ్ళటానికి తయారవుతున్నారు. వాళ్ళ అల్లరి చూచి ఆనందిస్తున్నాడు భర్త ! శేఖర్‌ను భర్తకు పరిచయం చేసింది. సరోజ పిల్లల్ని స్కూలుకు పంపే పనిలో నిమగ్నమైంది.

"సారీ! నాకు కుడిచెయ్యి లేదు" అంటూ ఎడం చేత్తో షేక్‌హాండ్ ఇచ్చా డతను.

"మిమ్మల్ని గురించి ఎప్పుడూ సరోజ చెప్తూ ఉండేది. కాలేజీలో మీరు అమ్మాయిల్ని బాగా ఏడిపించేవాళ్ళట" అంటూ నవ్వా డతను.

"ఏదో చిన్నతనం. అజ్ఞానం" అంటూ సిగ్గు పడ్డాడు శేఖర్.

"సరోజ ఋణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలి యటం లేదు. అసమర్థుడైన భర్తను కూడా దేవుడిలాగా చూస్తోంది. కాని జీవితంలోనే వస్తూం టాయి వెలుగు చీకట్లు."

"మీరు చాలా బాధపడుతున్నారు" అన్నాడు శేఖర్.

"పరభాగ్యోపజీవి కూడా దుఃఖభాగుల్లో ఒకడని అంటారు."

"కాని మీరు ఇతరుల భాగ్యంతో జీవించటం లేదు కదండీ ! అలా అంటే నన్ను పరాయిదాన్నిగా చూస్తున్నారన్నమాట" అంటూ సరోజ పిల్లల సంభాషణ మధ్య అందుకుంది.

"మీరు అలా అనుకోకూడదు. భార్యాభర్తలలో ఎవరైనా సరే, సమర్థులైనవారు సంసారాన్ని ఈద వచ్చు. వాళ్ళిద్దరికీ ఉండే అనురాగం, స్నేహం డబ్బువల్ల, సంపాదనవల్ల వచ్చేది కాదు. ఈ విష యంలో సరోజ—ధైర్యానికి ఆమెని అభినందించ వచ్చు. దానికోసం మీరు బాధపడకూడదు" అన్నాడు శేఖర్.

ఆరోజల్లా అక్కడే గడిపాడు శేఖర్. సాయంత్రం ఆయన్ని తీసుకుని బయల్దేరాడు. ఇద్దరూ కారులో చాలాసేపు తిరిగారు. చివరికి ఒక ఏకాంత ప్రదే శంలో కూర్చున్నారు. శేఖర్ తన కథ యావత్తూ ఆయనతో చెప్పుకుని ఏడ్చాడు.

పాపం ! శేఖర్ పరిస్థితి చూచి ఆయన జాలి పడ్డాడు.

* * *

సరోజ—భర్తను కారులో ఎక్కించుకుని సాగర్ దగ్గరకు చేరాడు. చీకటి పడుతోంది. సరస్సు దృశ్యందగ్గర దూరంలోనే కారు ఆపాడు. అతనికి చూపించాడు శేఖర్; కొద్ది దూరంలో ఉన్నాడు మామగారు.

అతను లేచి రెండడుగులు ముందుకువేసి, మళ్లీ వెనక్కి వచ్చాడు. శేఖర్ కార్లోనే ఉన్నాడు.

"ఆలోచించవద్దు. ఈ రోజుతో సరోజకు కష్టాలుండవ్. నీ పిల్లలు సుఖపడ్తారు. నువ్వు సుఖపడ్తావ్. నా వ్యథ తగ్గుతుంది" అంటూ శేఖర్ రెండుచేతులెత్తి దణ్ణంపెట్టాడు.

"ఆ పని నువ్వే ఎందుకు చెయ్యలేవూ?" అన్నా డతను శాంతంగా.

"నా చేతకాదు. చిన్నప్పట్నుంచి ఆయన చేతు ల్లోనే పెరిగాను; తండ్రిలాంటివాడు. నా చేతు ల్లాట్టంలేదు. నా కోసంకాదు; ఎదుటివాళ్ళకోసం చేస్తున్నాను. ఒక చెయ్యి లేకపోతేనే నువ్వింత బాధపడ్తున్నావే ? చదువుకున్న సరోజ ఉంది కాబట్టి నీకు ఫరవాలేదు; కాని, వాళ్ళు ? నిరక్షరాస్యులు; ఒళ్ళు వంచి పనిచేసేవాళ్ళు. వాళ్ళ గతి ఎలా ఉంటుందో ఆలోచించు. మనం చేస్తున్నది మంచిపని కాకపోవచ్చు. కాని ఒకవైపున ధర్మం మనపక్షం వుంది. మనకు పాపంలేదు....ఇదే సమయం.... ఇంకొంచెం సేపట్లో ఆయన అక్కణ్ణుంచి లేచి వచ్చేస్తాడు .... మళ్లీ మనకు వీలు దొరకదు."

అతను మెల్లిగా ముందుకు సాగిపోయ్యాడు. శేఖర్ అక్కడ ఉండలేక కారులో ఇంటికివచ్చి, ఆఫీసు గదిలో కూర్చుని టేబిల్‌మీద తలపెట్టి ఏడుస్తు న్నాడు.

అరగంట తరువాత అతను వచ్చాడు. ఏడుస్తున్న శేఖర్‌ని చూచాడు; ఏడ్చాడు. అతడిప్పుడు సరోజ భర్తకాదు.... హంతకుడు....

"ఏమైంది" అన్నాడు శేఖర్ ఏడుస్తూనే.

"అయిపోయింది" అన్నాడు తను వెక్కివెక్కి ఏడుస్తూ.

ఏడుస్తూనే శేఖర్ అతని చేతిలో యాభైవేలుం చాడు.

"ఛీ, మావాడు డబ్బుకోసం గడ్డితింటాడు. నేనూ ఆ పనే చేశాను. ఇంత డబ్బుతో ఒక ప్రాణం తియ్యగలిగాం. కాని దీనికి లక్షరెట్లు ఇచ్చినా

ఆయన ప్రాణం తెప్పించగలవా ?" అంటూ సూటిగా శేఖర్—కళ్లలోకి చూచాడు. శేఖర్ భయపడ్డాడు.

"భయపడ్డా వెందుకోయ్ శేఖర్! నీ కేం భయం లేదు. నీ కేం శిక్ష పడదు. పడేది నాకే. నీ కేం బాధ లేదు; నేనే బాధపడేది. జీవితాంతం వ్యథతో కుళ్ళి చావాల్సింది నేనే. కాస్త డబ్బు నా చేతికిచ్చి ఈ బాధ నంతా నీకు లేకుండా చేసుకున్నావ్. అదృష్ట వంతుడివి."

"శేఖర్ చేతుల్లో మొహం పెట్టుకుని ఏడ్చాడు. నా బాధమాత్రం నీ కేం తెలుసు. తండ్రిలాంటి వాణ్ణి చేతులారా చంపించాను. అనుక్షణం నా ఎదుట ఆయన కనపడుతున్నాడు. ఇంతే; జీవితాంతం కన బడ్తూనే వుంటాడు. నన్నేడిపిస్తూనే వుంటాడు." అంటూ ఘోరున ఏడ్చాడు.

"ఆయన బాధ నీకు తెలియదు. నాకు తెలుసు. నేను చూచాను. దగ్గరికి వెళ్లాను. నన్ను చూచి భయపడ్డాడు. ఆ క్షణాన నన్ను చూడలేదు ఆయన. నా కళ్లను చూచాడు; తెలుసుకున్నాడు. నా కళ్ళు ఆయనకి చెప్పాయి; నేను హత్యచెయ్యబోతున్నానని. పాపం! ఆయన కళ్ళు .... 'నే నేం పాపం చేశాను? నన్ను ఎందుకు చంపుతావు' అని దీనంగా బతి మాలాయి. ఆ క్షణాన ఆయన కళ్లు మాట్లాడిన భాష నాకు అర్థంకాలేదు. ఆయన చొక్కాను గుండెల మీద పట్టుకున్నాను. పాపం చిన్నవాణ్ణి నాకు దణ్ణం పెట్టాడు. ఎందుకువచ్చింది నాకు ఆ ముసలాడిమీద కోపం. ఆయనెవరో నే నెరగనే? మొదటి చూపులోనే తోకాన్నించి వంపించావే! ఎందుకు చేశాను ?" అంటూ ఏడుస్తున్నాడు. "ఇంకేం చెప్పుకు. నేను విన్లేను. చస్తున్నవాణ్ణి ఇంకా ఎందుకు చంపుతావు ?"

"ఏడవకు శేఖర్! ఏడ్వవలసింది నేను ఒక్కణ్ణే. నువ్వు పూర్తిగా ఏమీ చూడలేదు. అప్పుడే వెళ్లను. నువ్వు చేసిన పనికి శిక్ష విధించకుండా వెళ్తానా? జీవితాంతం నిన్ను ఏడ్పేట్టు చెయ్యకుండా వెళ్తానా? ఆయన చొక్కా పట్టుకున్నాను. ఎవరూ లేరు—ఆయన కళ్ళు ఎవరికోసమో వెతికాయి.... ఎవరికోస మనుకున్నావ్.... ఆయన అల్లుడు శేఖర్ కోసం..తనని రక్షిస్తాడనుకున్నాడు.... తన కొడు కనుకున్నాడు..... తను పెంచి పెద్దవాణ్ణి చేసినందుకు తన ప్రాణం రక్షిస్తాడనుకొన్నాడు .... పాపం! పా! ఆయన ప్రాణం తీయటానికి కారణం ఎవరో తెలిస్తేగా.... చెప్పాను.... నా తప్పులేదని ఆయనతో చెప్పాను.... దానికి కారణం నువ్వేనని చెప్పాను.... ఆయన ఆశ నిరాశ అయింది....నువ్వు రావని తెలుసుకున్నాడు.... వణికిపోయ్యాడు. 'శేఖర్! నే నేం పాపం చేశానోయ్!' అంటూ ఏడ్చాడు.... పాపం.... విడిచిపెడ్దా మను కున్నాను...అమ్మో! విడిచిపెడ్తే పోలీసులకు చెప్తాడు. ఇంకా ఆలోచించలేదు .... ఒకే వూపుతో వెనక్కి నెట్టాను.... పాపం.... ఒరుగులాంటి మనిషి.... గాలిలో ఎగురుతూ ఎగురుతూ కిందపడ్డాడు.... పడ్తూ ఏమన్నాడో తెలుసా?"

"ఆపు.... ఇంకా నేను విన్లేను. నేను బతకను.... నేనూ వెళ్లిపోతాను" అంటూ శేఖర్ లేచాడు.

"ఆగు! వెళ్లాల్సింది నువ్వు కాదు నేను; నిండు జీవితాన్ని నాశనం చేసింది నేను"

"నీ కెందుకు బాధ? ఆయన నీకేమీ అవడుగా! నువ్వెందుకు ఏడుస్తావ్? డబ్బు తీసుకుని వెళ్లిపో!"

"నిజానికి నా కేమీ అవడు. కాని ఆయనా మాన వుడే. బాంధవ్యంలోనే ప్రేమలుంటాయా ? మానవుడికీ, మానవుడికీ మధ్య ఎప్పుడూ వుంటుంది ప్రేమ; రక్త బాంధవ్యంతో కాదు."

"నువ్వు ముందు ఇక్కణ్ణుంచి వెళ్లిపో. లేక పోతే నేను తల బద్దలు కొట్టుకుని చస్తాను."

"నువ్వుకాదు; చావాల్సింది నేను. నేను కాదు నా చెయ్యి....ఈ చెయ్యి చేసింది ఈ పని....నా కీ ఒక్కచెయ్యే వుంచింది ఈ పని చెయ్యటానికే కాబోలు. దీని గతి చూడు ఏమవుతుందో ?" అంటూ ఏడుస్తూనే దుఃఖంతో చేతిని కిటికీ అద్దాలకేసి బాదాడు. అద్దాలన్నీ ఒకటి.. రెండూ.. మూడు.. అన్నీ పగిలిపొయ్యాయి. చేతివెంట రక్తం ధారగా కార్తోంది.

రక్తం చూసేసరికి శేఖర్ గుండె ఝల్లుమంది; ఏడ్చాడు.

"కాస్త రక్తం చూట్టానికే ఇలా అయిపోయావ్. నేను చూచింది నువ్వు చూడగలవా ?" అంటూ నవ్వాడు.

"నన్నింకా ఏడిపించకు. నీ కాళ్ళు పట్టుకుం టాను. ఇంటినిండా రక్తం పడింది. పోలీసులు వస్తే, అన్నీ బయటపడ్తాయి... అప్పుడు మనల్ని.. ఏం చేస్తారో ?"

"ఏం చేస్తారు? చచ్చినవాళ్లని ఇంకేం చెయ్య గలరు? 'హత్యల్లో అనుభవంలేని అమాయకులని' జాలి తలుస్తారు. మన చేతుల్తో మన ప్రాణాలు తీసుకునే శ్రమ తప్పిస్తారు" అంటూ బయల్దేరాడు.

"డబ్బు తీసుకెళ్ళు. సరోజ నీకోసం ఎదురు చూస్తూ ఉంటుంది. నీచేత వ్యాపారం చెయ్యించ టానికి డబ్బిస్తానని చెప్పాను."

"మంచి వ్యాపారం చెయ్యించావ్. సరోజ ఇప్పుడు నాకోసం ఎదురు చూడదు. ఒకప్పుడు నేను మానవుణ్ణి. ఆమె హృదయంలో స్థానం లభించింది. అది పోగొట్టుకున్నాను. ఆమె—ముఖం చూడలేను. హంతకుడిగా ఆమెను జీవితాంతం మోసం చెయ్యలేను. నేను వెళ్లేది వేరే చోటు. ఎవర్నయితే చేతులారా చంపానో, ఆయన కాళ్ళ మీదే పడి క్షమాపణ చెప్పుకుంటా. ఆయన తప్ప ఇంకెవరూ క్షమించలేరు." అంటూ గబగబా బయ టికి వెళ్లిపోయాడు శేఖర్. ఏడుపుకు అంతులేదు. ఇంటినిండా రక్తం .... పోలీసుల్తో చెప్తాడేమో? ఆవేశంలో అతను; .... గబగబా బాత్‌రూంలోంచి బకెట్‌నిండా నీళ్ళు తెచ్చాడు. తడిగుడ్డతో నేల మీద కూచుని ఇల్లు తుడుస్తున్నాడు; ఏడు స్తున్నాడు. అరగంట నుంచి నీళ్ల పంపుపు వింటూ, నీళ్లని పక్కగది—తలుపు తీసి చూస్తున్న రమ ..... "పోలీసులు మాత్రం ఈయనకే శిక్ష విధించగలరు" అనుకుంటూ, భర్తకు సాయం చేస్తోంది ఇల్లు తుడవటంలో. ఇద్దరూ ఏడుస్తూ, తడిగుడ్డల్తో రక్తం—మరకలు తుడుస్తున్నారు. ★

## అతని ఎన్నిక

17 వ పేజీ తరువాయి

వదులుగా ఆమర్చినట్టుండి, దానిమీద వళ్లని చర్మంతో కప్పబడినట్టుండేది. ముఖంలో ఎత్తికనిపించేది ముక్కు. ఒడ్డెకె కంఠంలాగ పొడుగ్గా సన్నగావున్న కంఠం, ముక్కుకిందనున్న బోసి నోరు, ముక్కు రెండుపక్కల్లో గుంతల్లావున్న కళ్ళు బోడిగా నున్నతల, దానికి విరుద్ధంగా చెంపలమీదుగా దిగివచ్చి కోసుగానున్న గడ్డం నుండి రొమ్ముదాకా పెరిగిన తెల్లటి గడ్డం. అతన్ని చూసినవారందరూ "వీడికి గడ్డం ఇంత ఏపుగా పెరిగిందికాని, తలపైన ఒక్క వెంట్రుకైనా లేదేం ?" అనుకునేవారు. అతన్ని చూసినవారందరికీ అస్థిపంజరంలా ఉన్న దేహమూ, మాదిలావున్న ముక్కూ, చాలా అసహ్యాన్ని కలిగించేవి. అతని ముక్కు ఎంత పెద్దగా అనిపించేదంటే, కృశ మైనదేహం, ఆ ముక్కుకు, అతుక్కుందేమో అనిపించేది. పొడుగాటి కర్రకు తొడిగినట్టున్న మురికి పైజామాలోని చిరుగులకు లెక్కలేదు. చిరిగిపోయిన లాల్చీకి బొత్తములన్నా లేకపోవటంతో చేతులు పైకెత్తినప్పుడల్లా రెక్కల్లా కనబడేవి.

పరిచయమున్నవాళ్ళకి అలీ మరింత క్రూరంగా కనబడేవాడు. అతని రాతిగుండె, క్రూరస్వభావం, కరకుమాటలు, అందరిని భయపడేటట్టు చేసేవి.

కాని అతని రాతిగుండెలో నుండికూడ ఒక్కొక్క సారి ప్రేమ వాత్సల్యాలు తొంగిచూసేవి. అలీకి తన పావురాలంటే ఎనలేని ప్రీతి. అక్కరతో పావు రాలను చేతిలో వుంచుకొని పసిపిల్లలను ముద్దు చేసినట్టు ముద్దుచేసేవాడు. ఒక్కొక్క పావురానికి కూడా దానిరంగు, స్వభావాలకు తగ్గట్టు పేరు పెట్టాడు. తన దగ్గరున్న వందపావురాల్లో ఏ ఒక్కటి అక్కడ లేకపోయినా, అతను ఇట్టే కనుక్కునేవాడు. అప్పుడు ఆ పావురం పేరుతో గట్టిగా కేకేసి ఈల వేసేవాడు. ఆ ఈలవిని, పావురం ఎక్కడున్నాసరే, ఎగిరివచ్చి అతని తలమీద వాలేది. ఒక్కసారి, అప్పు డప్పుడు తప్పించుకుపోతూవున్న పావురాన్ని తిరిగి తెచ్చుకోవడానికి అలీ నానా అగచాట్లూ పడ్డాడు. అప్పుడు దానితోడు పావురాలని ఎగరవేసి, వాటి మూలంగా అది మళ్ళీ తన దగ్గరకే వచ్చేట్టు